315676

Reg. No 1118 — విడిప్రతి రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO — Editor : S. SAMBHU PRASAD.

Vol. 30. Andhra Patrika Madras, Saturday, 10-7-43 No. 85

సిసిలీద్వీపంలో మిత్రసేనలు దిగినవి

సిసిలీదాడి ఐరోపాఖండ విముక్తికి ప్రథమసోపానం

ఫ్రెంచి ప్రజలకు జనరల్ ఈసెన్‌హావర్ సందేశం

లండను, జూలై 10.—

నేటిదినం ఉదయం మిత్రసేనలు సిసిలీద్వీపములో దిగుట ప్రారంభించినట్లు అధికార ప్రకటన గావింపబడినది.



జెనరలు ఈసనుహోవరు నాయకత్వం

జెనరలు ఈసనుహోవరు నాయకత్వమున మిత్రసేనలు నేటిదినం ఉదయం సిసిలీలో దిగుటకు ప్రారంభించినవనియు, సేనలు దిగుటకు పూర్వం దారుణమగు విమానదాడులు జరిగినవనియు ఉత్తర ఆఫ్రికా మిత్రమండలి కేంద్రపు అధికారులు ప్రకటించుచున్నారు.

మిత్రమండలి యుద్ధనావలు దండయాత్ర ప్రారంభించిన సేనలను తీసికొని వచ్చినవనియు, కోస్తా ప్రాంతములందున్న రక్షణలపై యుద్ధనావలనుండి ఫిరంగిగుండ్ల వర్షము కురిపించబడెననియు ప్రకటింపబడినది.

ఈసెనుహోవరు ప్రకటన

ఐరోపాఖండ విముక్తికి సిసిలీ దండయాత్ర ప్రథమ సోపానమని ఫ్రాన్సు ప్రజల నుద్దేశించి జెనరలు ఈసెనుహోవరుగారొక బ్రాడుకాస్టు ప్రకటన గావించిరి.

ఫ్రాన్సు ప్రజలు త్వరపడి యెట్టి చర్య తీసికొనకూడదనియు ఉత్తరువులకై నిరీక్షించు చుండవలెనని ఈసెనుహోవరుగారు బ్రాడ్‌కాస్టులో చెప్పిరి.

ఈదండయాత్రలో ఫ్రాన్సు సేనలు పాల్గొనుటలేదని తెలియుచున్నది.

సిసిలీలో మిత్ర పురోగమనం

లండను, జులయి 10:—

సిసిలీ రేవులలో అడుగుపెట్టిన మిత్రసేన శత్రుసేనను నస్సునూనముగా ఎదురించుచు సమీపమున గల జర్మను ఇటాలియను రక్షణస్థానములను చేరబోవుచున్నది. ...

భూమి అతిసారవంతమైనది. ఒకప్పుడు రోమునకు కావాల్సిన ఆహారధాన్యములన్నీ ఇక్కడనుంచే సప్లయి అవుతూవుండేవి. ఇప్పటికీ కొన్ని కాయధాన్యాలు ఇందు పండుచున్నవి. ... యుద్ధానికి కావాల్సిన సల్ఫర్ ఇక్కడ చాలా ఎక్కువగా లభించుతూ వుంది.

సమశీతోష్ణస్థితి కలిగి నివాసయోగ్యంగా వుంటుంది. ... సిసిలీ ... క్రీస్తుకు పూర్వం 735 వ సంవత్సరంలో ... మొట్టమొదటి గ్రీక్ స్థావరం యేర్పడింది. ...

మధ్యధరా ప్రాంతంలో మిత్రయుద్ధతంత్రం

యుద్ధరంగములను విభజించుకొన్నారు

లండను, జూలై 9:—

దక్షిణ ఆఫ్రికాపై ప్రతీకారము

ఖరేసభ సలహాలు

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, జూలై 9:—

దక్షిణ ఆఫ్రికా 'పెగ్గింగు బిల్లు'ను విచారించుటకు డా॥ ఖరే గారొక సభ సమావేశపరిచియుండిరి. ఈ సభ యూనియను ప్రభుత్వమును ప్రతిఘటించుటకు గల మూడు అవకాశములను చర్చించెనని తెలియుచున్నది. అవియేవన: (1) ఎగుమతులను, దిగుమతులను నిషేధించుట (2) ఏజంటు జనరలును పిలిపించుకొనుట (3) భారతదేశములో నివసించు దక్షిణఆఫ్రికా ప్రజలపై రెసిప్రాసిటీ అక్టును అమలుపరచుట.

రెసిప్రాసిటీ అక్టు సవరణ

ప్రస్తుత రెసిప్రాసిటీ అక్టు ఆచరణీయము కాదనియు, ప్రయోజన విరహితమైనదనియు, ... దాదాపు 150 మంది దక్షిణ ఆఫ్రికావారున్నారు. ...

అర్థికనిషేధము

ఇండియా-దక్షిణ ఆఫ్రికా వాణిజ్య సంబంధము తాత్కాలిక వాణిజ్య ఒడంబడిక ద్వారా జరుగుచున్నదనియు, ...

కుర్స్కు దక్షిణాన దారుణయుద్ధం

సంగ్రామఫలితం త్వరలోనే తేలవచ్చు

రష్యాను సంధికి నొప్పించటానికే జర్మనులిప్పుడు విజృంభించింది?

మాస్కో, జూలై 9:—

కుర్స్కు బియల్గరాడు మార్గము భయంకర రణరంగంగా మారినది. బియల్గరాడు ప్రదేశమున సోవియటు రక్షణలు ఛేదింపబడినవని సోవియటు ప్రకటన తెలిపిన మాటకు, ఇక్కడ సోవియటు రక్షణలు ఛేదింపబడినవనియే అర్థమని రాయిటరు ప్రత్యేకవిలేఖరి స్పష్టముచేసెను. ఇక్కడ రష్యనులకు గొప్ప ఆపదకలుగలేదు కాని వచ్చే 24 గంటలలో జరుగు పోరాటముయొక్క ఫలితము ...

కుర్స్కు ఓరెలుమధ్య ప్రదేశం

...

సంధికి రష్యాను నొడబడజేయుటకే ఈ యుద్ధము

...

శత్రునష్టం పెరుగుచున్నది

ఓరెల్-కుర్స్కు-బియల్గరాడు ప్రాంతమున శత్రునష్టం 1850 టాంకుల వరకును 810 విమానములవరకును పెరిగినది. కాని శత్రువు నిలువగా చాలాసేనను ఇక్కడ అట్టె పెట్టుకొనియున్నాడు.

రష్యనుల రహస్యపువెత్తు

...

విమానాల పోరాటము

...

రాయలసీమ క్షామనిధి

కనీసం లక్షరూపాయలు సేకరించాలి

సర్ విజయాగారి సంచారం

విజయనగరం, జూలై 9:—

ఆంధ్రమహాసభ కార్యదర్శి శ్రీ వెన్నేటి సత్యనారాయణగారిట్లు ప్రకటిస్తున్నారు. ...

వైస్రాయికి మహాత్ముడు వ్రాసిన క్రొత్త లేఖ

కొలదిదినములలోనే గొప్పమార్పులు జరుగును?

ఢిల్లీ, జూలై 9:—

"... కాల్" అను పత్రికలో యీ క్రింది విషయములు ...:—

భారతజాతీయవాదుల వర్గంలో గొప్ప మార్పులను కల్పించే నిర్ణయములు కొలదిదినములలోనే చేయబడును. గాంధీమహాత్ముడు వైస్రాయికి వ్రాసిన ఒక లేఖనుబట్టి యీ క్రొత్త నిర్ణయములు జరుగునని ...

సంతమావులూరు రైలుప్రమాదం వివరాలు

మరణసంఖ్య ఇంతవరకు నిర్ధారణకాలేదు

ప్రమాదానికికారణం - అధికార సంజాయిషి

(మా ప్రత్యేక విలేఖరి)

చెన్నపురి జూలై 9:—

బెజవాడ సంతకల్లు లైనుపై సంతమావులూరువద్ద 6 తేది, తెల్లవారుఝామున రైలు ప్రమాదము జరిగిన చోటును మా ప్రత్యేక విలేఖరి పోయి చూచివచ్చెను. అనంతరం మా ప్రతినిధి ఎం. ఎస్. ఎం. రైల్వే కంపెనీ జనరల్ మేనేజరు, ఏజెంటు అగు కార్టన్ గారిని చూచెను. ఈ రెంటి ఫలితముగ మాకీ క్రింది సమాచారము తెలియవచ్చుచున్నది.

ప్రమాదం జరిగినస్థలం

ప్రమాదము జరిగినస్థలము బెజవాడ సంతకల్లు లైనుపై సంతమావులూరుకు సుమారు రెండుమైళ్ళున్నది. 454 మైలు 3-4 టెలిగ్రాఫ్ స్తంభముల మధ్య ప్రమాదము సంభవించినది. ...

(4 పేజి చూడుడు)

4 పేజి చూడుడు

నైరృతి పసిఫిక్:

ముండాపాలిమేరలో అమెరికనుసేన

శత్రుసేనదింపుయత్నం విఫలమైనది

వాషింగుటను, జూలై 9:—

సాలమనులలో న్యూజార్జియా దీవిలోని ముండా విమానాశ్రయ రక్షణార్థముగా జపానువారు అదివిలో సేనను దింపుటకు ప్రయత్నము చేసినట్లును అది అమెరికనుల ప్రతికూలప్రయత్నముల చేత విఫలమై...

ఆ దీవిలోని ముండాను అమెరికను ఆర్టిలరీ ... ఫిరంగిగుండ్లు విశేషంగా ప్రయోగించినవి.

EDUCATIONAL

సెంట్రల్ ట్యుటోరియల్ కాలేజీ, బ్రాడీపేట, గుంటూరు.

ఆంధ్ర మెట్రిక్యులేషన్, బెనారస్ అడ్మిషన్, కేంబ్రిడ్జి సీనియర్; S. S. L. C; ఇంటర్మీడియట్; రిజర్వుడు కంపెనీ సర్టిఫికేటు పరీక్షలకు తర్ఫీదుక్లాసులు 1-7-43 నుండి ప్రారంభమైనవి. పరీక్ష పోయిన వారు ఇప్పుడు చేరవచ్చును. స్త్రీలకు ప్రత్యేక తరగతులు కలవు. వివరములకు:— కె. రామారావు, బి. ఎస్. ఇ, ఎల్. ఎల్. బి. ప్రిన్సిపాలు.

MATRIMONIAL

మంచి ఆస్తికలిగి గవర్నమెంటు ఉద్యోగములో నెలకు రు 200 లు సంపాదించుచున్న ఒక తెలగకులస్థుని (widower) వివాహమాడుటకు అందకత్తెయై యింగ్లీషు చదివి సుమారు 25 సం॥ములుగల ఒక ఆంధ్ర తెలగకన్యక కావలెను. వివరములకు:— బాక్సు నెం. 805 c/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

కావలెను

పరిమళ కర్పూరాన్ని అమ్ముటానికి అన్నిచోట్లా తాలూకా ఏజన్సీలు కావలెను. షరతులకు వ్రాసుకోనుడు:— కె. సోమసుందరం, 186, రంగస్వామి కోయిలవీధి, బెంగుళూరు సిటీ.

తూర్పు గో॥ జిల్లాబోర్డు, కాకినాడ.

హెడ్మాష్టరు, సెకండరీ గ్రేడు

యోగ్యతలు కలిగినట్టి అభ్యర్థులనుండియు, సేవాపనిని చేస్తూ వృత్తిపనులయందు స్పెషలిస్టు నుండియు, తూర్పుగోదావరి జిల్లాబోర్డువారి క్రింద నున్న ఎలిమెంటరీ పాఠశాలలలో ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడు చున్నవి. పూర్తి వివరాలకు, దరఖాస్తు ఫారములకు, రు 0-8-0 లు రుసుముతో, ప్రెసిడెంటు, తూర్పుగోదావరి జిల్లాబోర్డు, కాకినాడకు వ్రాసుకొనవచ్చును.

తూర్పుగోదావరి జిల్లాబోర్డు, కాకినాడ. 6-7-1943 | బి. బి. సర్వారాయుడు, ప్రెసిడెంటు.

ప్రకటనలు

బెజవాడలోని చీప్ గ్రెయిను డిపోలకు గోణుసు సూరుబస్తాల బియ్యము సప్లయి చేయుటకు గాను 20-7-43 తేదీలోపల సీలుచేసిన దరఖాస్తులు పంపుకొనవలెను. షరతులు సెక్రెటరీ ఆఫీసులో కనుగొనవలెను.

గొల్లపూడి నరసింహారావు, సెక్రెటరీ, చీప్ గ్రెయిన్ డిపోస్. బెజవాడ, 6-7-43.

గుడివాడ కాపురస్థులు లేటు రాచకర్ల సూర్యప్రకాశరావు భార్య సత్యవతమ్మకు 19-6-36 న వ్రాసిన దస్తావేజు, అన్నిట్టి జరిగిన కొన్ని ఏర్పాట్లను బట్టి వ్రాయబడినందున, యివ్వబడిన బలిప తి పొందు గ్రామములోని సర్వే 162; 429/1 నెంబర్ల భూమిని ఆమె విక్రయించ దలచినట్లు తెలియుచున్నది. సదరు భూమిని ఎవ్విధమైన అన్యాక్రాంతము చేయుటకు ఆమెకు అధికారము లేదు. గాన ఎవ్వరు ఎట్టి విక్రయాది అన్యాక్రాంతములను ఆమెవలన పొందగూడదు.

రాచకర్ల సుబ్బయ్యగారలు, రాచకర్ల సోమసుందరరావుగారలు.

సరోజా ఇండస్ట్రియల్ కంపెనీ

ఆక్షేప్

అన్నిరకముల సీసా సామానులు దొరకును: సీసా బెల్టులు, సూలు, కార్లు సీసా, గడ్డిబాసలు వగైరా.

ఆంధ్ర ప్లాకు నాన్ సిటాకు ఎం. రంగారావుగారు, మెయిన్ సప్లయిర్ ప్రింటింగ్ ప్రెస్సు, బెజవాడ. ఏజెంట్లు కావలెను.

రూ. 1,000 లు పందెం

అద్భుతమైన పరిశోధన

మాజిక్ ఉంగరం

మాజిక్, కనికట్టువిద్యవలెంగా తయారు చేయబడిన యీ ఉంగరం అద్భుతమైన కార్యములను చేస్తుంది. అపాయం, రోగం నుండి కాపాడుతుంది. దుష్టగ్రహ పీడ సన్నగిల్లును. ప్రేమ, వ్యాపారం, సంతతి లలో జయం, మనోభీష్టం అన్నీ పొందగలరు. కేవలం ఈ ఉంగరం మీకు అంగరక్ష. వెల రు 1-15-0 లు పోస్టేజి వేరు. సంతృప్తిలేని యెడల డబ్బు వాపసు. 2 (2-80)

SHRI RATNAGIRI SWAMI,
P. B. No. 282, (A. P. M.) LAHORE.

గంటలపంచాంగం

స్వభాను సం॥ ఆషాఢ శు॥ నవమి 1943 సం॥ జూలై 11 ఆదివారం

ఆశ్లేష తె 5-40 చిత్త సా 5-10 వర్జ్యం రా 10-48 ల 12-25 కు.

శు॥ దశమి జూలై 12 సోమవారం

స్వాతి తె 4-50 స్వాతి సా 5-25 వర్జ్యం రా 10-56 ల 12-31 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ జ్యేష్ఠ శు॥ అష్టమి శనివారము

బహిరంగవిచారణ జరుపాలి

ఈనెల 6-వ తేదీ తెల్లవారు ఝామున సంతమాగులూరు వద్ద సంభవించిన రైల్వే ప్రమాదము, మొదట అనుకొనిన దానికంటె కూడ ఘోరమైనదని ఇపుడిపుడే తెలియుచున్న వివరములవలన వెల్లడియగుచున్నది. మొట్టమొదట ని ప్రమాదమున 8 మంది హతులైరనియు, 50 మందికి గాయములు తగిలెననియు అధికారులు వెల్లడించిరి. ఒక్కొక్కరోజు గడచినకొలదియు నీ సంఖ్య హెచ్చుచున్నది. ఇన్నటి వార్తలయందు హతులైన వారి సంఖ్య 28 వరకును పెరిగెను. కాని, ఆ రైలులో ప్రయాణమొనర్చినవారు, హతులసంఖ్య దీనికింకను కొన్ని రెట్లుండునని తెలుపుచున్నారు. ప్రమాదము జరిగిన సమయమును, పరిస్థితులను పరికించిన మీదట, వారి యభిప్రాయములు నిరాధారమైనవని తలంచుటకు వీలులేదు. తెల్లవారుఝామున ప్రయాణీకులలో చాలమంది నిద్రావశులై యుందురు. బయట వర్షము కురియుచుండుటచే ప్రయాణీకులు రైలుపెట్టెల కిటికీ తలుపులను గూడ మూసియుందురు. ఈవిధముగ ఇంచుమించు పూర్తిగ బంధింపబడిన ఆరు రైలు పెట్టెలు రైలు మార్గమున కిరుప్రక్కల గల జలప్రవాహమున పడిపోయినవి; ఇట్టి పరిస్థితులలో జననష్టము అధికముగ నుండుటయందసంగత మెద్దియు నుండదు.

ప్రయాణీకులు చెప్పుటేగాదు. మా ప్రత్యేకప్రతినిధితో సంభాషించుచు, ఎం.ఎస్.ఎం.రైల్వే ఏజెంటు కూడ, ఇట్టి ప్రమాదమును తన ఉద్యోగకాలమునందెవ్వడును చూచి యుండలేదని తెలిపియుండెను. ఈ దారుణప్రమాదమునకు కారణము తలవని తలంపుగ రైలుకు ఆటంకముగా వచ్చిన నీటి ముంపే నని ఏజెంటుగారు తెలుపుచున్నారు. ఈ సమాధానమెవరిని గాని సంతృప్తిపరుచునని తలంపము. అకస్మికముగ వర్షములు తరుచు సంభవించుచునేయుండును. వానివలన రైలుమార్గములకు నష్టములు కలుగుచునే యుండును, అవి సర్వసాధారణముగు సంఘటనలు. అట్టివి సంభవించినపుడుగూడ రైలు బండ్లకు ప్రమాదములు కలుగకుండ కట్టుదిట్టముల గావించుట రైల్వే అధికారుల విధి. ఇందుకొరకే పగటి వేళలందును, రాత్రులందును రైలు మార్గము పోడుగునను 'ప్లెటోలు' లు ఏర్పరుపబడును. ఆ కేసిన వర్షముచే రైల్వే లైను కొట్టుకొని పోయినపుడు, 'ప్లెటోలు' ఏర్పాటు లేమైనవి, రైలు డ్రైవరు, గార్డు తగుజాగ్రతయందుండిరా, వారట్టిజాగ్రతయందున్నను గూడ వారిశక్తికతీతమగు పరిస్థితులేమి సంభవించినవి అను విషయములు సమగ్రమగు బహిరంగ విచారణయందు గాని బయల్పడవు. అందుచే నీ ప్రమాదమునకు బాధ్యతల నిపుడు నిర్ణయింపబూనుట మా యుద్దేశము గాదు. కాని, ప్రమాదము జరిగినపిమ్మట రైల్వే అధికారుల ఏర్పాటులు మాత్రము ఏమాత్రము సంతృప్తికరముగ లేవని చెప్పక తప్పదు. రైలుబండ్లు ప్రక్కకు పడిపోయినపుడు, ప్రయాణీకులలో కొందరు రాబండ్ల క్రిందపడి యుండవచ్చును. రైలుపెట్టెలలోనే విస్తారముగనున్న సామానుక్రింద కొందరు పడియుండవచ్చును. "పెతికినంతవరకు పెట్టెలపైనుంచి చూచినచో, లోపల శవములు గాని, గాయపడినవారు గాని కనుపించలేద"ని ఏజెంటుగారు తెలిపియుండుట వాస్తవమే. కాని పెట్టెలలోనికి మనుష్యులను దింపి, అచ్చటి సామానులను ఎత్తించి వెతికించినగాని, హాని క్రింద నెవరైన పడియున్నదియు లేనిదియు నొటుల దెలియును. రైలు పెట్టెల కింద పడిపోయిన వారి గతి యేమైనదో తెలియు టెట్లు? రైల్వే పెట్టెలను, క్రేనులతో నెత్తించి, సరిగ నిలిపి పరీక్షించిన గాని అట్టి వారిగతి తెలియుట దుస్సాధ్యమని అధికారులనవచ్చును. ఈ ప్రమాదము జరిగి నాల్గురోజులైనది. ప్రమాదము జరిగిన 14 గంటలలోనే "లైను క్లియరు" చేయబడెనని ఏజెంటుగారు తెలుపుచున్నారు. అప్పటినుండియు రైలుబండ్లు నరాసరిగనడచుచునే యున్నవి. అయినను, ఈపడిపోయిన పెట్టెలను ఎత్తి నిలబెట్టుటకు కావలసిన 'క్రేను'లు హుబ్లీనుండి రాబోవు సోమ, బుధవారములకు గాని వచ్చు సూచనలు లేవట. అంతవరకును పడిపోయిన రైలు పెట్టెలు అటులనే యుండవలసినదే నా. ఈలోపున, ఆ పెట్టెలయందు గాని క్రిందగాని శవములున్నచో గుర్తించుటకు గూడ వీలులేకుండ పోవలసినదేనా? మార్గము సరిచేయబడినవెంటనే, మొట్టమొదట రైలు పెట్టెలను లేవనెత్తుటకు క్రేనులను తెప్పించి బండ్లను ఎత్తించినయెడల, కొనప్రాపిరితో నుండు కొందరి ప్రాణములైన రక్షింపబడు నవకాశముండెడిది గదా. రైల్వే అధికారు లట్టి చర్యనెందుకు గైకొనియుండలేదు. మార్గము సరియైన వెంటనే మామూలు రైలుబండ్లను నడిపించుకొను విషయమున అధికారులు గనపరచిన కార్యనిర్వహణ దక్షతను, క్రేనులదెప్పించి ప్రమాదములకు గురియైయుండు అభాగ్యులగు ప్రయాణీకుల గతిని కనుగొను విషయమున నేల గనుపరచలేదు. ఈ విషయములు ప్రజలను చాల ఆందోళనపరచుచున్నవి. కేంద్రప్రభుత్వమువారు ఈ ప్రమాదమును గురించి వెంటనే బహిరంగముగు విచారణను జరిపించి, చర్యగైకొనసేగాని ఈ యలజడి తగ్గదు.

ఉద్యోగుల మార్పులు

మద్రాసు, జూలై 8:—

ఎస్. వి. రామమూర్తి ఐ. సి. ఎస్. గారు, గవర్నరుగారి అడ్వైజరు 12 వ తేదీ నుండి 6 వారాలు సెలవు పుచ్చుకొందురు. వారి స్థానే టి. ఆస్టిను గారు సెలవునుండి వచ్చి పనిచేయుదురు. రామమూర్తిగారు సెలవు నుండి వచ్చిననాటక సర్ హ్యూహూడు గారు 6 వారాలు సెలవు పెట్టెదరు. వారు వచ్చినాక సర్ జి. టి. బోసుగారు సెలవుపెట్టెదరని తెలియుచున్నది.

సి. మార్గబంధు గారు గుంటూరులోను, ఎస్. కృష్ణమూర్తిగారు రాజమండ్రిలోను, ఎస్. శేషాద్రి అయ్యంగారు నెల్లూరులోను, కె. మల్లికార్జునరావుగారు బెజవాడలోను జిల్లా వెటర్నరీ ఆఫీసరులుగ నియమింపబడిరి.

జీరో-రూజ్వెల్టు ఒడంబడిక

3 లక్షల ఫ్రెంచిసేనకు ఆయుధసప్లయి

ఫ్రాన్సు జపానుతో పోరును

వాషింగ్టను, జూలై 9:— ఫ్రెంచి నాయకుడగు జీరో గారితో వివిధ సైనిక విషయములను గూర్చి చర్చించితిమని అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షులగు రూజ్వెల్టు గారు బయటపెట్టిరి.

జర్మనులను వెడలగొట్టుటకై ఫ్రాన్సుపై దండెత్తుటకు గాను ఉత్తరాఫ్రికాలో మిత్రపక్షమున సిద్ధముగానున్న 3 లక్షల ఫ్రెంచిసేనకు నవీన యుద్ధపరికరములు సప్లయి చేయుటకు రూజ్వెల్టుగారంగీకరించిరని జీరోగారు పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటనచేసిరి.

ఫ్రెంచివారు జపానుతో పోరగలరు

యూరోపులో జర్మనీ గర్వమణచిన తర్వాత ఫ్రెంచివారు జపానుతో పోరగలరని జీరోగారు వాగ్దానము చేసిరి.

జీరోగారు పత్రికావిలేఖరులతో ముచ్చటించుచు తెలిపిన ఇతర విషయములు. "జనరల్ డిగాల్ గారు ఫ్రెంచి దాస్యవిమోచన సంఘమున కధ్యక్షులుగా పనిచేయుచున్నారు. ఫ్రాన్సుకు శత్రుపరిపాలన మొంచి ఫ్రెంచిప్రజల కిష్టమగు రాజ్యాంగమును ఏర్పరచుటే మా ఇరువురి ఆశయము.

ఇంతవరకు ఉత్తరాఫ్రికాలో 3 లక్షల ఫ్రెంచిసేనలో 75 వేల మందికి మాత్రమే నవీనాయుధము లుండెను. మిగతవారికి గూడ అమెరికా సంయుక్తరాష్ట్రము లిక ఆయుధములు సమకూర్పగలదు. ఫ్రెంచి సామ్రాజ్యములోని అంగబలమును నౌకావిమానాశ్రయములను యుద్ధనౌకలను మిత్రమండలి దేశములన్నియు యుద్ధావసరముల కొరకు నిరభ్యంతరంగా వాడుకొనవచ్చు."

లాఠీఛార్జీ-కాల్పులు అరెస్టులు

అహమదాబాదు, జూలై 9:—

ఈనాడు అహమదాబాదులో గాంధి రోడ్డులో ఒక పురోగమనం బయలుదేరింది. పోలీసువారు దానిని చెదరగొట్టారు. ప్రజలు పోలీసులపై రాళ్లు విసిరారు. పోలీసులు కాల్పులు జరిపారు. రాళ్లదెబ్బలవల్ల పోలీసువారిలో కొందరికి గాయాలు తగిలాయి. పోలీసు వారు సుమారు 12 మందిని అరెస్టుచేశారు.

[illegible]

సెక్యూరిటీ ఖైదీల విడుదల

అహమదాబాదు, జూలై 8:—

[illegible]

ఒకగదిలో తుపాకులు తోటాలు

కలకత్తా, జూలై 9:—

[illegible]

దీర్ఘవాయిదా ప్లానింగుకమిటీ సమావేశము

న్యూఢిల్లీ, జూలై 9:—

[illegible]

అట్లాంటికు యుద్ధం

మిత్రనావల నష్టం తక్కువ యూబోట్ల నష్టం ఎక్కువ

జూనునెల లెక్క వివరాలు

లండను, జూలై 9:— నేడు శుక్రవారం బ్రిటిష్ ప్రధాని కార్యాలయము నుండి యీ క్రింది ప్రకటన చేయబడెను:—

శత్రు జలాంతర్గాములతో జరుగుచున్న యుద్ధమును గూర్చియు, ఆ యుద్ధ పద్ధతులను గూర్చియు, అటు అమెరికాలోను ఇటు ఇంగ్లాండులోను గల పత్రికలలో కొందరు ప్రముఖులు వ్రాయుచున్న వ్రాతలను అమెరికా ప్రెసిడెంటున్ను బ్రిటిషు ప్రధానియున్ను శ్రద్ధగా గమనించవలసి వచ్చినది. ఇటువంటి వ్రాతలలోని కొన్ని భాగములను శత్రువులు సంపాదించేయెడల, వారికి యిటువంటి విషయములలో తెలియదగిన సమాచారంకంటె ఎక్కువ సమాచారం తెలియగలదు. అందువల్ల, ప్రతిమాసమున్ను 10 తేదీని బ్రిటిషు ప్రధానియున్ను అమెరికా ప్రెసిడెంటున్ను కలిసి ఆమోదించిన ఒక ప్రకటన చేయుటకు నిశ్చయింపబడినది.

అప్పుడప్పుడు ఏవైన కొన్ని ప్రత్యేక సంఘటనలను గూర్చియు ప్రత్యేక చర్యలను గూర్చియు సక్రమంగా వార్తాధికారులచే పరిశోధింపబడి వార్తలైనను, అమెరికా ప్రెసిడెంటువల్లగాని, బ్రిటిషు ప్రధానివల్లగాని చేయబడు ప్రకటనపైనను కొన్ని యీ జలాంతర్గామి సమరముల గూర్చి చేయబడుచుండవచ్చును. అవిగాక, ప్రతిమాసమున్ను 10 తేదీని ప్రకటింపబడే ప్రకటనయొక్కటే, అమెరికా ప్రభుత్వం తరపునగాని, ఇంగ్లాండు ప్రభుత్వం తరపునగాని యీ విషయమై చేయబడు ప్రకటనగానుండును. ఈ ప్రకారంగా అన్ని డిపార్టుమెంటులకును ఉత్తరువులు పంపబడెను.

పత్రికలకు యీ జలాంతర్గామి సమర విషయములో ఏదైనా వ్యవహార విశేషములను చర్చింపవలసినచో, యీ ప్రభుత్వ ప్రకటనలో వివరింపబడిన అంశములను మించి చర్చించకుండా ప్రభుత్వాధికారుల సంకల్పములతో ప్రస్తుతించవలెను. అటులగా వ్యవహరించి నందువల్ల, శత్రువులు నిజమైన లెక్క వివరములను తెలిసికొనలేక అంగలార్చవలసి యుండగలరు. సముద్రంమీద జరుగుచున్న యుద్ధతంత్రంలో మనకిది చాలా ముఖ్యమైన విషయము.

బ్రిటిషు అమెరికను ప్రభుత్వముల జాయింటు ప్రకటన

బ్రిటిషు ప్రభుత్వమున్ను, అమెరికను ప్రభుత్వమున్ను కలిసి యీ క్రింది జాయింటు ప్రకటన చేశారు:—

[illegible]

క్రొత్తనావల నిర్మాణం

[illegible]

స్థానిక వార్తలు

మదరాసు, జూలై 10:— మదరాసులోని ట్రిప్లికేను కో-ఆపరేటివ్ స్టోర్సులో వచ్చే సోమవారం నుండి బెజవాడ బియ్యం రెండుసార్లు మరలో వండిన బియ్యము విక్రయించుటకు ఏర్పాటులు జరుగుచున్నవి.

నెల్లూరునుండి బియ్యం దిగుమతి విషయం ఆలోచించుటకు ప్రాంతీయ మార్కెటింగు సొసయిటీ కార్యదర్శిగారు నిన్న మదరాసునుండి నెల్లూరు పోయిరి.

కాఫీ కల్తీ

హోటల్సులో కాఫీపొడియందు యితర వస్తువులను కలిపి కల్తీకాఫీ సప్లయి చేయుటను వారించుటకుగాను, ఎస్టబ్లిషుమెంటు సవరించాలనుకొన్న జనరలు సూచనను ప్రభుత్వంవా రంగీకరించిరి.

రాకపోకలు

శ్రీ కె॥ యం. జి. ప్లాట్సుగారు నిన్న రాత్రి ఉదకమండలమునకు వెళ్లిరి. ఎ. టి. బి. హోర్సిగారు అనంతపురమునకు వెళ్లిరి.

ఆంధ్రవిజ్ఞాన సమితి

పై సమితి యాజమాన్యమున, ఆదివారం 11 తేదీ సాయంకాలం 6 గం॥లకు నెం 13 రెండాల్పురోడ్డునందలి "విక్టోరియా లాహిలాస్" భవనమునందు రాజమహేంద్రవరం వాస్తవ్యులు శ్రీయుత పుచ్చల బ్రహ్మదాసుగారు "రుక్మిణీకళ్యాణము" హరికథా కాలక్షేపం చేయుదురు.

ఇండియన్ ఫైన్ ఆర్ట్సు సంఘమం

రేపు ఆదివారము 11 వ తేదీ సాయంత్రము 5-30 ఘంటలకు గోఖలేహాలులో సంగీత విద్వాంసులు రామనాథ అయ్యర్, గోవిందస్వామి వాయులిన్ ఫిడియులో, కల్యాణి రామనాథన్ మృదంగ వాద్యములతో పాటకచ్చేరి గావించెదరు.

టీ. టి. వి. హైస్కూలుకి దానం

శ్రీమతి త్రిపుర సుందరి అమ్మాళ్ గారు (శ్రీ శ్రీ ఎ. పార్థసారథి మొదలియారు గారి భార్య) టి. టి. వి. హైస్కూలు భవన నిర్మాణమునకు రు 1000, పేదబాలుర భోజనానికి 1000, మొదలియారు బాలుర జీతాలకు 1000. మొత్తం 3000 దానంచేసిరి.

రైల్వే పోర్టరుకు ప్రమాదం

సెంట్రలు స్టేషనులో నిన్న సాయంత్రం బొంబాయి ఎక్స్ప్రెసు వస్తూవుండగా దాని నెక్కబోయిన ఒక కూలివాడు ఆకస్మికముగా ప్లాట్ఫారముకు రైలుబండికి మధ్యపడి తీవ్రగాయాలు పొందెను. అతనిని జనరలు ఆసుపత్రిలో చేర్చిన మీదట అక్కడ ఒక కాలు నరికివేయవలసివచ్చెను.

ఇల్లు పడగొట్టినపుడు ప్రమాదం

[illegible]

నోటీసులు

నాకొమారుడు హైదర్ వల్లీ ఉరఫ్ హైదర్ ఖాన్ పిచ్చివాడుగా వున్నాడు. అతనికి బుద్ధి స్వాధీనము లేదు గనుక అతని కెల్ల యెవరున్ను యేమిన్ని వ్రాయించుకోకూడదు. వ్రాయించుకొన్న చెల్లదని యిందు మూలముగ తెలుపడమైనది.

మదనపల్లె, 1-7-43 } మంకీ అసరుల్లాఖాన్ భార్య మందీ హైనబీ.

కడప సబ్ కోర్టులో

O. P. No. 1/1943.

పిటీషనరు:—కాశిరెడ్డి గంగిరెడ్డిగారు సాకిన్ పొటూడుతాలూకా, రాజంపేట.

రెస్పాండెంటు:—కరణం పుల్లయ్యగారి ధర్మయ్య సాకిన్ పొటూడుతాలూకా రాజంపేట.

ఈ నెంబరు పిటిషనురు రెస్పాండెంటుకు చేరవలసిన, వడ్డీ బరాగ్సుపైకం రు 5500-0-0 లు కోర్టులో డిపాజిట్టుచేస్తూ ట్రాన్స్ఫర్ ప్రాపర్టీ యాక్టు సెక్షను 83 క్రింద పిటిషన్ దాఖలుచేయగా సదరు పిటిషన్ పైన నోటీసుకు వుత్తర్వు అయి 20-7-1943 తేదీకి పైకోర్టులో వాయిదావేసియున్నారు. గాన తమరు ది 20-7-1943 తేది వుదయం 11 గంటలకు పైకోర్టులో హాజరు అయి వడ్డీ బరాగ్సుపైకం మీరు తీసుకొని వడ్డీబరాగ్సు దస్తావేజు కోర్టులో హాజరు పెట్టవలసినదిగా మీకు ఇందుమూలకముగా తెలుపడమయినది.

7-7-43. ఎ. శ్రీపతిరావు, పిటీషనరుతరఫు ప్లీడరు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నరసాపురంనుండి రాజమండ్రికి నడచు నం. 363 రు ప్యాసెంజరు 1943 సం॥రం జూలై 12 వ తేదీనుండి దిగువ తెలిపిన రివైజు టైమింగుల ప్రకారము నడచును.

		గం. ని.
నరసాపూరు	బయలుదేరుట	4-0
పాలకొల్లు	,,	4-18
లంకలకోడేరు	,,	4-22
వీరవాసరం	,,	4-32
పెన్నాడ అగ్రహారం	,,	4-45
భీమవరం	చేరుట	4-53
	బయలుదేరుట	5-05
ఉండి	,,	5-15
ఆకివీడు	,,	5-25
పులపర్రు	,,	5-33
ఆత్రిలి	,,	5-39
గణపవరం	బయలుదేరుట	5-48
నిడమర్రు	,,	5-58
భీమడోలు	,,	6-07
పూళ్ల	,,	6-14
ఏలూరు	చేరుట	6-36
	బయలుదేరుట	7-26
బ్రాహ్మణగూడెం		...
నాగల్లు	బయలుదేరుట	7-38
పశివేదల	,,	...
కొవ్వూరు	,,	7-48
గోదావరి	,,	8-06
రాజమండ్రి	,,	8-16

స్త్రీలు పురుషులను ఎట్లు వశపరచుకొందురు

పురుషులు తమతోటివారి ఆదరణ ఎట్లు బడయగలరు

మీ కాలేయమునుండి ప్రేగులలోనికి అనుదినము రెండుపింట్ల పైత్యరసము ప్రవహింపవలెను. మీరు తినిన ఆహారము మీ ప్రేగులలో కుళ్లిపోవును. ఇది మీ శరీరమునంతను చెరచును. మీ నాలుక, చర్మము పచ్చపడును, మొటిమలు లేచును, కాంతిహీనమైన కన్నులు, శ్వాసవాసనవేయును, రుచి తప్పును, అపానవాయువు ఉద్భవించును, తలతిరుగును, తలనొప్పి మొదలగునవి ప్రాప్తించును. మీరు చూచుటకు కష్టముగాను, దుర్వాసన వేయును. మీ కోపోద్రేకపరులగుదురు. ప్రతివారు మీ వద్దనుండి వెళ్లిపోదలంతురు.

విరేచనకారులు పనిచేయవు. యేలన అవి ప్రేగులకొనలను మాత్రము కదల్చును. అది మీలో కుళ్లిన కల్మషమును పోగొట్టదు.

పైత్యరసముయొక్క ప్రవాహమే యీ [illegible]

CARTER 40 M

టపాబంట్రోతు సెషన్సుకు కమిటు చేయబడెను

మదరాసు, జూలై 10:— [illegible]

ఉచితము

నెలకు రు 750 లు గణించుకొనండి

అందంలోను, కాంతి, కళలలోను అసలు బంగారంవలె నుండు మా స్టర్లింగు న్యూగోల్డు ఆభరణాలు అమ్మదు ప్రతినెల మీరు చాలా డబ్బు సంపాదించుకొనగలరు.

ఒక మెడగొలుసు, ఒకజత గుండీలు, ఒకజత చెవిపోగులు, ఒకజత గాజులు, ఒక బొంబాయి ఫ్యాషన్ ఉంగరము గల శాంపిలు సెట్టు శాంపిలుగా పంపబడును. 1 (2-109) ఏజన్సీషరతులు- క్యాటలాగు ఉచితము.

STERLING NEW GOLD CO,
(A. P. M.) P. B. 262 Lahore.

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్స్యూరెన్సు సొసైటీ లిమిటెడ్

హెడ్డాఫీసు - మద్రాసు.

1942 సం॥రపు ఫలితాల సంగ్రహం

ప్రీమియం రాబడి	రూ. 3,83,022-12-0
జీవితఫండుకు చేర్చినది	రూ. 2,82,421- 8-5
జీవితఫండు	రూ. 12,90,434-1-7
ఆస్తులు	దాదాపు 14 లక్షలు

విద్యా, వివాహపు ఎండోమెంటు పాలసీల ఆకర్షణీయమైన స్కీములకు వ్రాసి తెలిసికొనుడు.

బిళ్లలుచేయు యంత్రము

గవర్నరుగారి సన్నను, టాటాఐరన్ అండ్ స్టీల్ కంపెనీ, లిమిటెడ్. పి.హెచ్.అస్సాం ప్రభుత్వపు డైరెక్టరు గార్లచే ప్రశంసింప బడినది.

దళసరిగానిక్కలుపూత ప్రాయబడి ఇత్తడితో తయారు చేయబడినది. 25 తు॥లు తూకంవుంటుంది. చాలాకాలం పనిచేస్తుంది. పనిచేయడం సులభం. అందంగా తయారు చేయబడినది. వివిధపు యాస్ప్రిబిళ్లల వరకు మాణంగల వాటిని కి మొదలు 10 గ్రెయినుల వరకు అన్నిరకాల చూర్ణము, పేస్టుల నుంచి గం॥కు 350 బిళ్లలను తయారుచేయును. ఖరీదు రు. 16/- పోస్టేజి అ. 0-12-0

నచ్చకపోతే డబ్బు వాపసు చేయబడును 15 రోజులతర్వాత ధరలు హెచ్చింపబడును.

THE TABLET MACHINE WORKS
41, Kayasthan Road, Cawnpore

T. N. 11 K. P. C.

గొప్పరకం గడియారాలు

5 సం॥లు గ్యారంటీ. క్రోమియంకేసు చేతిగడియారము రూ 15-8-0 గోల్డెన్ రూ 16-8-0 స్త్రీల సైజు రూ 18/- రోల్డుగోల్డు రూ 20/- రెక్టాంగ్యులర్ రూ 25/- 4 జూయెల్సుగల రోల్డుగోల్డు 10 సం॥లు గ్యారంటీ. రూ 27/- ప్రశస్తమైనది రూ 30/- పోస్టేజి అణాలు 10/- ప్రత్యేకం ఏ రెంటికిగాని ఆర్డరుయిచ్చిన పోస్టేజి ఉచితం

. DAVID & CO, P.B. 11424, CALCUTTA

అసమానమైన రేడియం ఎమరి

రేడియం ఎమరి తగిన గ్రేడ్

గ్రెయినులలో 10, 12, 14, 16, 18, 20, 30' 40, 50, 60, 70, 80, 90, 120, 150 & 200 మెష్ సప్లయిచేయబడును. ఇది రైసుమిల్లులు, పిండిమరలు, ఎమరీ పేపరు, ఎమరీగుడ్డ తయారుచేయుటకు, గ్రైండింగ్‌మిల్సు, మెటల్ యిండస్ట్రీ, ఆప్టికల్ యిండస్ట్రీ, ఎలెక్ట్రోప్లేటింగ్, బాల్సు గ్రైండింగు మొదలైనవాటికి నుపయోగించును. సోల్ ఏజంట్లు:—

ఆనంద బ్రదర్సు,
మైసూరుబ్యాంక్ బిల్డింగు అవెన్యూరోడ్డు. బెంగుళూరుసిటీ.

దుకాణాలు కూడా దొరకును.

సౌత్ ఇండియా కార్పొరేషను (మద్రాస్) లిమిటెడ్, బెజవాడ.

ఆంధ్రదేశ వార్తలు

కళింగపట్నం

జూలై 8:— కళింగపట్నం కాపురస్థులు కోట అప్పల నరసయ్యగారిని ప్రభుత్వంవారు డిస్ట్రిక్టు మున్సిఫు పదవిలో నియమించినందున కళింగపట్నం పౌరులు వీరి గౌరవార్థం ఉపాహార విందు చేశారు. ఈ విందుకు 500 మంది వచ్చారు. అప్పల నరసయ్యగారిని ఆశీర్వదిస్తూ యీసభలో గొప్పనుగా చాలా మాట్లాడారు. (స్వ. వి)

నిడదవోలు

జూలై 5:— ఈ నెల 1, 2 తేదీలను ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘ ఆర్గనైజరు శ్రీమతి మానుకొండ సూర్యావతిగారు ఈ గ్రామం వచ్చి 5 చోట్ల సభలు పెట్టి స్త్రీ సంఘముల ఆవశ్యకత, వారు చేయవలసిన విధులు, ఆహార సమస్యలు మున్నగు విషయములను గూర్చి విపులంగా ఉపన్యసించారు. శ్రీమతులు కొండా రంగనాయకమ్మ, గోగినేని సుభద్రమ్మగార్లు కూడా ఈ ప్రచారములో పాల్గొన్నారు. ఇక్కడ మహిళా సంఘంలో చాలామంది చేరారు. (స్వ. వి.)

శింగరాయకొండ

జూలై 5:— ఈ దినము సాయంకాలము యస్. పి. కె. మెమోరియల్ హాలువద్ద జరిగిన గ్రామ యువజన సమావేశము గ్రైహాలుకు ట్రస్టీలు గ్రామోద్యోగులు డాక్టర్ ఏ. వి. శేషయ్యగారు, పద్మనాభుని నరసింహశ్రేష్టి, శిశాగోల్లు రామయ్య శ్రేష్టి, ముద్దాళి రాధాకృష్ణయ్య శ్రేష్టి, పొత్తూరు సుబ్బరాయుడు శ్రేష్టిగార్లు ఎన్నుకొబడిరి. పై హాలునందు స్థాపించబడిన క్లబ్ కు శ్రీ ఏ. వి. శేషయ్యగారు అధ్యక్షులుగను ముద్దాళి చినరంతు శ్రేష్టిగారు సహాయాధ్యక్షులుగను, పద్మనాభుని నరసింహ శ్రేష్టిగారు కార్యదర్శిగను, మరికొందరు కార్యవర్గ సభ్యులుగను ఎన్నుకొనబడిరి. (ఓ. వి.)

నరసాపురం స్త్రీ పునర్వివాహ సంఘం వార్షికోత్సవం

నర్సాపురం, జూలై 5:— నర్సాపురం హిందూ స్త్రీ పునర్వివాహ సహాయక సంఘ 9 వ వార్షికోత్సవము ఆసైంటు కమర్షియల్ టౌన్సు ఆఫీసరు శ్రీ జమ్మి శేషగిరిరావుగారి అధ్యక్షతను నిన్న సాయంకాలము విఠలు శరణాలయములో జరిగినది. గౌరవకార్యదర్శి శ్రీ ఎ. యస్. శెట్టిగారు వార్షిక నివేదికను చదివిరి.

శ్రీమతి స్థానం సత్యదేవి గారి గానకచేరియున్ను, శ్రీయుత ప్రసాద్ గారి వేణు గానమున్ను జరిగెను. ఈ సందర్భమున సత్యదేవిగారికి సంఘంవారు "గానకోకిల" బిరుదున్ను, బంగారు పతకమున్ను ఇచ్చి బహూకరించిరి.

నూతనముగా ఎన్నుకొనబడిన అధ్యక్షులు శ్రీ రుమ్మలపల్లి వీరభద్రరావుగారి గౌరవార్థము తేనీటివిందు గావింపబడెను. అధ్యక్షులు భవన నిర్మాణమునకై రు 500/- విరాళమొసంగిరి. (స్వ. వి)

పశ్చిమ గోదావరిజిల్లా కమ్యూనిస్టు కాన్ఫరెన్సు

ఏలూరు, జూలై 5:— పై మహాసభ 1, 2, 3 వ తేదీలలో జిల్లా కమిటీ ఆఫీసులో వరుసగా శ్రీ పేరేటి వెంకటరత్నం, శ్రీ గారపాటి యుగంధర్, శ్రీ వేములపల్లి హనుమంతరావుగార్ల అధ్యక్షతను జయప్రదముగ జరిగెను. మహాసభ ప్రారంభిస్తూ రాష్ట్ర ప్రతినిధి టి. కె. రామస్వామి బి. ఏ. రాజకీయ ప్రతిష్టంభన, ఆహార సమస్యలగూర్చి మాట్లాడిరి.

జిల్లా కమిటీకి శ్రీ చన్నాప్రగడ ఏసొబోలిశెట్టి, కాకర్లపూడి ప్రాగ్నచంద్రరావు, చరకాల పట్టాభి రామారావు, పడిగొండ వెంకట సుబ్రహ్మణ్యశర్మ, వేములపల్లి హనుమంతరావుగార్లు సభ్యులుగను, శ్రీ కొండిసెట్టినాగను ఎన్నుకొనబడిరి. పోలిశెట్టి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకొనబడిరి. (ఓ. వి.)

శ్రీ కోటంరాజు పున్నయ్యగారికి బొంబాయి ఆంధ్రమహాసభ సన్మానం

బొంబాయి, జూలై 7:— "బొంబాయి ఆంధ్రమహాసభ కార్యవర్గం జూలై 5న తేదీ సమావేశమై "సింద్ అబ్జర్వర్" పత్రికా సంపాదకులను శ్రీ కోటంరాజు పున్నయ్యగారిని జూలై 18 వ తేదీ ఆదివారం సన్మానించుటకు తీర్మానించారు. శ్రీ కో. రామారావుగారు కూడ అప్పటికి బొంబాయిలో నున్న యెడల వారినిగూడ ఆహ్వానింప నిశ్చయించారు. (ఓ. వి.)

నరసాపురం పంచాయితీబోర్డు సభ

నరసాపురం, జూలై 5:— ఈ సాయంకాలము పంచాయితీబోర్డు భవనంలో అధ్యక్షులు శ్రీరామకవచపు వెంకట్రామయ్యగారి అధ్యక్షతను సభజరిగెను. నగరములోని దోమలబాధ నివారించుటకు గాను తగువర్యతీసుకొనుటకు తీర్మానించబడెను. (స్వ. వి.)

మదరాసులో జాతీయ మంత్రివర్గం

కాంగ్రెసువారు జోక్యంకలుగ జేసికొనకూడదు

శ్రీ కాశేశ్వరరావుగారి ప్రకటన

బెజవాడ, జూలై 8:— శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు క్రింది ప్రకటన గావించుచున్నారు:—

మద్రాసు రాజధానిలో జాతీయమంత్రివర్గ మేర్పరుప డాక్టరు వరదరాజులు నాయుడుగారి ప్రయత్నమునకు ఎవరు ఏర్పాటు చేసినా ఇళ్ళనందులకు సంతోషము. కాంగ్రెసు మ్యానిఫెస్టో ప్రకారంవచ్చినకాంగ్రెసు సభ్యులు మెజారిటీ కలిగివున్నారు గనుక ఈ ప్రతిష్టంభనము తొలగిపోయే వరకు కాంగ్రెసు మెజారిటీలోవున్న మద్రాసు సీమారు సెంట్రల్ ప్రావిన్సు సీమారులలో ఇటువంటి మంత్రివర్గాలను ప్రతిఘటించవలెనేగాని వాటికి సహకారము సలుపరాదు. ఎవరయినను కాంగ్రెసు శాసనసభ్యులు ఈ జాతీయ మంత్రివర్గములో చేరదలచుకున్నవారు తమ సభ్యత్వమునకు రాజీనామాయిచ్చి తిరిగి ఎన్నికలలో రావలెను ఇప్పుడు పార్టీనియమములు దాటిపోరాదు. (స్వ. వి.)

కీ॥ శే॥ శ్రీ బి ఆర్. వెంగుస్వామి అయ్యర్

పెనుకొండ, జూలై 6:— స్థానిక న్యాయవాదులును, స్థానికబోర్డు హైస్కూలు నిధిబాలురనిధి సంఘపు అధ్యక్షులు శ్రీ బి. ఆర్. వెంగుస్వామి అయ్యర్ బి. ఏ. బి. యల్. యల్. టి. గారు తమ 74 వ సం॥మున నిన్నటిదినము మధ్యాహ్నం కీర్తిశేషులైరి.

వీరు యీ యూరి పంచాయతీ బోర్డు అధ్యక్షులుగా 6 సం॥లు, హైస్కూలు హెడ్ మాస్టరుగా కొంతకాలము పనిచేసిరి

వీరి గౌరవార్థము నేటిదినము 11 గం॥కు కోర్టునందు మునిసిఫ్ గారు కోర్టుపని 10 నిమిషములు ఆపి కోర్టుహాలునందు శ్రీ వెంకస్వామి అయ్యర్ గారి ఆత్మశాంతికై ప్రార్థనలు సలిపిరి. (స్వ. వి)

బందరు అభ్యుదయ రచయితల సంఘం

బందరు, జులయి 7:— బందరుపట్టణ అభ్యుదయ రచయితలు 5 వ తేది ఆదివారంనాడు సమావేశమై పట్టణ అభ్యుదయ రచయితలసంఘ మేర్పరచిరి. శ్రీ కె. వెంకటరామశాస్త్రి, తెన్నేటి సూరి, మల్లాది నరసింహశాస్త్రి గార్లతో కూడిన కార్యనిర్వాహకవర్గ మెన్నుకో బడింది. సంఘ భవిష్యత్కార్యక్రమం నిర్ణయించబడింది. ఒక వ్రాతపత్రిక ప్రకటించుటకు తీర్మానించబడెను. శ్రీ తెన్నేటి సూరి, ముని మాణిక్యం నరసింహారావు, ఖాదర్ ఖాన్, మల్లాది నరసింహశాస్త్రి, వెంకట రామశాస్త్రిగార్లు వ్రాతపత్రికా సంపాదక వర్గంగా ఎన్నుకోబడ్డారు. (ఓ. వి.)

కీ॥ శే॥ ఘనాపాఠీ అప్పళ్ల సోమావధానులుగారు

తుని, జూలై 8:— బ్రహ్మశ్రీ, ఘనాపాఠీ అప్పళ్ల సోమావధానులుగారు ఈ నెల 3 వ తేది స్వర్గస్థులయిరి. శ్రీ రాజావారి సంస్కృత పాఠశాలయందు శ్రీ మీర్జా వల్లపరాజు అప్పల నరసింహరాజు గారి అధ్యక్షత క్రింద నిన్నటి శోభన గొప్ప సభజరిగి అందు అవధానుల గారి మరణమునకై విచారము తెలుపు తీర్మానం గావింపబడెను. స్వర్గస్థులయిన సోమావధానులుగారు 81 సం॥లు, జీవించి కృష్ణయజుర్వేదమున ఈ నాలుగు జిల్లాలు మొంగు, "ఘన"లో, అద్వితీయ ప్రజ్ఞ చూపించిరి. ఉగ్గాం, గద్వాల, మైసూరు, బరోడా సంస్థానసభలలో దిగ్విజయమును బొంది, సువర్ణకుండలములు, శాలువలు మొదలగు బహుమతులను బడసిరి. (స్వ. వి.)

శ్రీ కొసరాజు రాఘవయ్యచౌదరిగారికి కవిసన్మానం

గుంటూరు, జూలై 7:— కోయంబత్తూరు స్పిన్నింగు అండ్ వీవింగు మిల్సు యజమానులగు శ్రీ వి గోపాల నాయుడుగారు గుంటూరునావచ్చినప్పుడు కవులనగు శ్రీ కొసరాజు రాఘవయ్యచౌదరి పదివందల ఒక్క రూపాయలు కవిసన్మానంయిచ్చి గౌరవించారు.

శ్రీ గోపాల్ నాయుడుగారి తరఫున కృష్ణాకెనాల్ సి. ఎస్. పెబ్లియూ. కాటన్ మిల్సు మేనేజరు కె. వెంకటేశ్వరులు నాయుడుగారు పేయినొక్క రూపాయలు రావుబహదూరు జాగర్లమూడి కుప్పుస్వామి గారి ద్వారా రాఘవయ్యచౌదరిగారికిచ్చి సన్మానించిరి. (ఓ. వి.)

నెల్లూరుకు స్టాండర్డుగుడ్డ

నెల్లూరు, జూలై 8:— నెల్లూరు కో-ఆపరేటివ్ డిపోవారు 6 వ తేదీ నుండి స్టాండర్డుగుడ్డ గజము 1 కి రూ 0-10-0 చొ॥ మనిషి 1 కి, 6 గజములు చొ॥ అమ్ముచున్నారు. (స్వ. వి.)

రాయలసీమ క్షామనిధి వసూళ్లు

బెజవాడలో ఉపసంఘ నియామకం

బెజవాడ, జూలై 7:— ఆంధ్రమహాసభాధ్యక్షులు విజయనగరం కుమార రాజాగారు రాయలసీమ క్షామ నివారణ నిధి వసూలుచేయుటకు గాను ఈ నెల 18 తేదీన బెజవాడ రానున్నారు. ఆ రోజుకు ధనము వసూలుచేసి వారికి ఇచ్చి గౌరవించుటకుగాను నిన్న సాయంత్రం దిక్కజ్ఞాన సమాజ మందిరమునందు కాకరపర్తి భావనారాయణగారి అధ్యక్షతను సభ జరిగి అందు యీ క్రింది వారు ఈపనులు నిర్వహింప ఒక సంఘముగా ఏర్పాటు చేయబడిరి.

రాష్ట్రసంఘ సభ్యులుగా ఆంధ్రమహాసభ అధ్యక్షుల చే నియమింపబడినవారగు వుయ్యూరు కుమార రాజాగారు సి. రాజగోపాలాచారిగారు కాకరపర్తి భావనారాయణగారు పంగ్రంగి కేశవరావుగారు సుమ్మిశేదల వెంకటసుబ్బారావుగారు కోమాండూరు లక్ష్మీపతిరావుగార్లున్నూ వీరుగాక రావుసాహెబు డా॥ గోవిందరాజులు నాయుడుగారు ముద్దా నారాయణశర్మగారు రావుబహద్దూర్ అలపాటి కుటుంబరావుగారు శింగరాజు కృష్ణమోహనరావుగారు మంతెనారు వెంకటరెడ్డిగారు గాదిరాజు వెంకటేశ్వరరావుగారు రావుసాహెబు గోపు రామచంద్రరావుగారు పద్మనాభయ్యగారు గోపు శేషావతారం గారు బచ్చు వెంకటేశ్వర్లుగారు నందిపాటి వెంకటనరసింహారావుగారు ఆలపాటి రామమూర్తిగారు గెల్లి కృష్ణమూర్తిగారు అప్పన శ్రీ రాధాకృష్ణారావుగారు ఆరిక పూడి రామనాథచౌదరిగారు మహమ్మదు అలీబేగ్ సాహెబుగారు డా॥ జంపాల పక్షిణామూర్తిగారు కుందేరు సత్యనారాయణగారు దోర్బల శేషాద్రిశాస్త్రిగారు మెట్టపల్లి కోటేశ్వరరావుగారు చిట్టూరి రామకృష్ణయ్యగారు డాక్టరు రంగనాయకమ్మగారు బొడ్డపాటి సీతాబాయమ్మగారు పులిపాటి సుబ్బారావుగారు జయంతిపురం రాజాగారు. వీరుగాక ఇంకను కో ఆప్టు చేసు కొనుటకు కమిటీకి అధికారమివ్వబడెను. (స్వ. వి.)

అయిదవ గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభ

గుంటూరు, జూలై 6:— గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభ కార్యదర్శి శ్రీ గరికపాటి సేతు మాధవరావుగారు ఇలా వ్రాస్తున్నారు:— అయిదవ గుంటూరు జిల్లా ఆంధ్రమహాసభ జూలై 19 వ తేదీ గుంటూరులో సమావేశమవుతుంది. జనాబ్ మహబూబ్ ఆలీబేగ్ ఎం. ఎల్. ఏ. గారు సభా ప్రారంభకులు. సభాధ్యక్షులు శ్రీ కోమాండూరి లక్ష్మీపతిరావుగారు.

చిల్లరనాణెములు కేసు

అప్పీలులో ముద్దాయిల విడుదల

తుని, జూలై 8:— పెద్దాపురంసబ్ డివిజనల్ మేజస్ట్రేటు వారివద్ద తుని వర్తకులు శ్రీ చక్కా సూర్యనారాయణగారు, దాసరి నాగరాజు, యీ బుల్లి వెంకటరాజు గార్ల మీద పోలీసువారు తెచ్చిన చిల్లర నాణెములు వశపరచుకొనిన కేసులో దేశరక్షణ చట్టంక్రింద మేజస్ట్రేటు గారు ఒకొక్క ముద్దాయికి 1000 రూ॥ల కొప్పున జరిమానా మార్చినెలలో విధించిరి. యీ ముద్దాయిలు జిల్లా జడ్జిగారికి అప్పీలు చేయగా వారు యీ నెల 5 తేదీని ఆ జరిమానాలను కొట్టివేసి ముద్దాయిలు నిర్దోషులని తీర్పుచెప్పిరి. (స్వ. వి.)

విజయనగరంలో ఎగ్జైజరు రామమూర్తిగారు

విజయనగరం, జూలయి 7:— మంగళవారం సాయంకాలము పురపాలక సంఘ కార్యాలయమువద్ద ఎక్సైజకు రా. తి రామమూర్తిగారికి పౌరసన్మానము జరిగినది. బుధవారం ఉదయము మహారాజావారి ఆంధ్ర కళాశాలను దర్శించిరి. (స్వ. వి.)

అర్థణా మారకం తీసికొన్నందుకు శిక్ష

కాకినాడ, జూలై 6:— రూపాయి చిల్లర యిచ్చుటకు అర్థణా మారకం పుచ్చుకొన్నందుకుగాను దాసమ్మ అనే ఆమెకు సబు డివిజనలు మేజస్ట్రేటు గారు 15 రోజులు కఠినశిక్ష విధించారు. (స్వ. వి.)

దివితాలూకాలో కలరా

అవనిగడ్డ, జూలై 7:— దివిసీమలో దాదాపు 20 గ్రామములలో కలరా వ్యాపించినది. ఆరోగ్యశాఖవారు ఉదమముగా ఉద్యోగస్థులను వేసి తగినశ్రద్ధ తీసికొనుచున్నారు. (స్వ. వి.)

జ్యోతిషము

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి శీర్షికలేని పంపిన దేవిమహిమచే ఫలితములు వ్రాసి మీసీర్లకవరుసహా పంపుటకు రు 1/8/- సం॥ర ఫలితం సెలవారీ రు 1/12/-. పండిత సేమాని సోమేశంశర్మ, కాకినాడ.

CATARACT
కాటరాక్టు

Degon's EYE-CURE (Regd.) యింతకాలము నుండి యున్న కంటి పొరకును యితర కంటిరోగ్యులకు గ్యారంటీ అయిన ఔషధం. వేనకువేలు దీని గుణాన్ని పొందారు. అపాయకరమైన ఆపరేషను అక్కరలేదు. బుడ్డి 1-కి రు. 2/- పోస్టేజి అణాలు 10/-

KAMALA WORKS,
Panchpota, Bengal.

క్రొత్త జీవితము
అతిమూత్రవ్యాధుల నుండి విముక్తి

అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీ క్రొత్త విధానమువల్ల సంవత్సరములకొలదిగా అనుభవించిన బాధను మర్చిపోదురు. డయామెలిన్, 20 వ శతాబ్దపుగొప్ప పరిశోధన. అది సుప్రసిద్ధవైద్యులచేసిఫార్సు చేయబడినది. శారతమ్యగరిమను (Specific Gravity) సమపరచి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరములేకుండ చక్కెరను తగ్గించును.

అన్నిచోట్లను మందుల షాపులవద్ద దొరకును.

DIAMELIN FOR DIABETES

లోకల్ డిస్ట్రిబ్యూటర్లు: అప్పా అండ్ కో, ఎస్‌ప్లనేడ్, మద్రాసు.

అనేక విషయములుగల ఉచిత క్యాటలాగునకు డయామెలిను, పోస్టుబాక్సు నెం. 55, డిల్లీకి వ్రాసుకొనుడు.

ప్రకటన

నరసారావుపేటలో మా ఆంధ్ర దిన, సచిత్రవార, భారతీ పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ పి. స్వామి నాయుడుగారి స్థానే శ్రీ పి. నరేంద్రనాథ దత్తుగారిని మా న్యూస్ వెండరుగా 8-7-1943 తేది నుంచి నియమించినాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

బహిష్టు — వికారమంతట్లమైనా, నెలలుతరబడి గానిలదిపోయినా "కుమారి" (రిజిష్టర్డు) గ్యారంటీగా, హానిలేకుండా, యథాప్రకారంగా ఋతుస్రావమును చేయుచున్నది. సంతానవిరోధానికికూడా పనిచేస్తుంది. రూ. 3/-, పోస్టేజి 12 అ. వేరు. మొండి వ్యాధులకు ప్రత్యేకమందు రు 5/-వి.పి.అ.12. వేరు.

Mrs. P. DEVEE, F. D. S., (M. A.)
Tollygunge, Calcutta.

అపూర్వ శక్తి - పరీక్షించుడు!

ఈ అపూర్వమణిని నోటిలో నుంచుకొని మరల తీయువరకు, వీర్యపటుత్వము, అత్యుత్సాహము కలిగించును, దీనివల్ల ముక్కువ సౌఖ్యము ఆనందము, అనుభవింపగలరు.

రసమణి

ఖాళీ చూచుగాస్తాను లేదు. బుడ్లి నెలాఖరువరకు ఒకమణి రు.10 ఆటుతర్వాత రు. 12.

జాబులు యింగ్లీషులో వ్రాయండి.

K. S. Pathi Medical Hall, Palani S. I.

మా క్రింది ఆర్టు ఫోటోలు చూచినగాని మీరు ఆధునిక పురుషులు కాలేరు

వెల 100 రూ. 20/-లు.
20 రూ. 5/-లు.

పోస్టేజి, ప్యాకింగులకున్నూరు 0-8-0 ల స్టాంపులు పంపిన శాంపిలు పంపబడును.

F-1(2-85)

FEDERAL INDUSTRIES,
P. B. 330, Lahore.

పక్షవాతమునకు అమోఘమయిన క్షీరబల ఆయుర్వేద తైలము

వాడినవారు తృప్తి చెందుదురు.
ఆయుర్వేదాచార్య ఎ. మాధవమీనన్, ఎ. ఎం. ఎ. సి. కనావర్తిని ఫిజిషియన్.

మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
107 బ్రాడ్వే, మదరాసు

ఆరోగ్యముగా నుండుటకు కొన్నయినమము



లావణ్యమునకును, ఆరోగ్యమునకును

ANDREWS LIVER SALT
ఆండ్రూస్ లివర్ సాల్టు
ప్రయోగించండి

131

యుద్ధపరిస్థితులవలన ఆండ్రూస్ లివర్‌సాల్టు ప్రస్తుతం దొరక్కపోవడం కోచనీయమైన విషయం. అయితే యీ పరిస్థితులు తక్కువలో పోతుంది అది మాయమవుతుంది.

"కళ" సిరా

మీ ఫౌంటెన్ పెన్‌కు మంచి సిరా ఉపయోగించవలెను. వ్రాయుచున్నప్పుడు సిరా సక్రమముగా ప్రవహించవలెను. వ్రాసిన ఉత్తర క్షణములో ఆ అక్షరములు ఆరవలయును. మీ కలము చెడక పై గుణములతో శుభ్రముగా నుండవలెనంటే "కళ" సిరా వాడండి.

డిస్ట్రిబ్యూటర్లు:—
కళా ప్రోడక్ట్స్,
పోస్టుబాక్సు 263, మద్రాసు.

కాంక్రీటును గురించి సర్వవిషయములు.



యుద్ధసమయపు నిర్మాణములలో ముఖ్యావసరమౌ. సిమెంటుయొక్క వివిధోపయోగములను తెలుపునట్టి కొన్ని చిన్న పుస్తకాలివి. (పరిచూచి సరిక్రొత్తగా తయారుచేసినవి) పోస్టేజీ కాక వెల 2 అణాలు. 50 కి పైగావున్న ఈ చిన్నపుస్తకాల పూర్తి జాబితాకొరకు ఈకూపనను పంపండి.

ది కాంక్రీటు అసోసియేషన్ ఆఫ్ ఇండియా,
199, నాంటురోడ్డు, మద్రాసు.

సిమెంటుయొక్క వివిధోపయోగములను తెలుపునట్టి మీ చిన్నపుస్తకాల పూర్తి జాబితా వెంటనే నాకు పంపండి.

పేరు ....
విలాసము .... A. P

(పెద్ద అక్షరములు వ్రాయవలెను).

ఉపవాస దీక్ష.

భోజనం చెయ్యని రోజులలో మంట, గుండెల్లో నొప్పి, మొదలైనవి కలుగుతాయి. 'Bisurated' Magnesia ను వాడండి. ... 'Bisurated' Magnesia వాడండి.

బైసురేటెడ్ మెగ్నీషియా

లోటస్

చిరకాలపు గజ్జి, తామర - కూడ రూపుమాపుటలో అద్వితీయమైనది

... ఒక్క బుడ్డి రూ. 1 పోస్టేజి వేరు. 5 (2-79)

PADAM CHEMICAL WORKS,
44, Gandhi Square, Lahore.

టి. సి. యస్. గోల్డు మెటల్ నగలోలకులు



ఈ 1 జత రూ. 3/- 12 జతలవరకు వి. పి. చార్జి 10 అ.
టి. సి. నాగలింగప్ప అండ్ కంపెని,
280, వాల్‌టాక్సురోడ్డు, పార్కుటౌన్, మదరాసు.
ఏజంట్లు:— శ్రీ కె. యస్. తిమ్మన్నశెట్టిగారు, గోపురంవారి బిల్డింగ్సు, బెజవాడ

నెరసిన వెంట్రుకలు పోగొట్టుకొనుడు

"వివక్షైట్ హైరాయిలు" (రిజిష్టర్డు)



వెంట్రుకలు ముందు నెరసినట్లే, ఆయాల్లోగనె నల్లగా ... 10 సంవత్సరములకు పైగా ... ప్రార్థిస్తున్నాము. పెద్ద సీసా రు 2-4/-లు, చిన్నసీసా రు 2/- ...

ఏజంట్లు:— అప్పా అండ్ కో,
286, మైలాపూరు రోడ్డు, మద్రాసు.
స్టాకిస్టులు:— సి. జే. సేట్, 2, బందర్ వీధి, మద్రాసు, న్యూ స్టోర్, తిరుపతి

ఆతంకనిగ్రహమాత్రలు

సేవించి మీ యౌవనమును, సత్తువను, జీవశక్తిని కాపాడుకొనుడు. ...
32 మాత్రల డబ్బీ రూ. 1-0-0.

ఆతంకనిగ్రహఫార్మసీ

28, బ్రాడ్వే, మద్రాసు.
ఏజంట్లు:— శ్రీనివాస మెడికల్ స్టోర్సు, బెజవాడ. రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు, ఏలూరు. ఆనంద ఫార్మసీ, ... వి. ఎస్. శర్మ, ... రాజమండ్రి.

RANIPEN
RANIPEN
KALES SALES ASSOCIATION

కాశ్మీర్
దగ్గులఅమోఘనివారిణి

మధురలో హరిజన సత్రం

బూలాభాయి దేశాయిగారి దానం

మధుర, జూలై 8:— బూలాభాయి దేశాయిగారు ... హరిజన సేవా సంఘమునకు ... రూ 10000 లతో కట్టించబడిన హరిజన సత్రము "నందభవాగ హాలు" వి. వి. ... స్వామి ... గారు తెరచిరి. ... 1932 సం॥ గాంధీగారి ఉపవాస ... సందర్భమున ... హరిజనులకు ... సత్రము ... ఉపయోగించుకొనవలెనని ... తెలిపిరి.

సి. రాజగోపాలాచారిగారు ఆరిని 14 ... హరిజనులకు ... దేవాలయములు ... ప్రత్యేకంగా హరిజన సత్రముండుట ... రాజగోపాలాచారిగారు తెలిపిరి. ...

జైలునుండి విడుదల

శ్రీ ఆర్. వెంకటరెడ్డిగారి విడుదల

విశాఖ, జూలై 9:— సుమారు 8 మాసములక్రింద అరెస్టుచేయబడి వేలూరు జైలులో డిటెన్యూగా ... ప్రసిద్ధ ... శ్రీ ఆర్. వెంకటరెడ్డిగారు 15 రోజుల ... ఈ దినము విశాఖకు వచ్చిరి. (స్వ. వి.)

యస్. యస్. వరదాచారిగారి విడుదల

తిరుపతి, జూలై 9:— శ్రీ యస్. యస్. వరదాచారి యం. యల్. ఏ. ఈ దినము ... వేలూరు జైలునుండి విడుదలయ్యెను. (స్వ. వి.)

తిరుపతిరాజుగారి విడుదల అరెస్టు

బళ్లారి, జూలై 7:— నిన్నటిదినం బళ్లారి జైలులో ... తిరుపతిరాజు గారు విడుదల చేయబడిరి. వారు జైలునుండి ... పోలీసువారు మరల డిఫెన్సు ... అరెస్టుచేసి వేలూరు జైలుకు తీసికొనిపోయిరి. (స్వ. వి.)

సర్ సి. ఆర్. రెడ్డిగారు

విశాఖ, జూలై 9:— ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్‌చాన్సలరు సర్ సి. ఆర్. రామలింగారెడ్డిగారు ఈనెల 16 వ తేదీ విశాఖనుండి మద్రాసుకు ప్రయాణం ... ఈనెల 22 వ తేదీకి గుంటూరు ... కాన్వొకేషను ... తెలుపుచున్నారు.

గొప్ప ఇంటి వివాహము

మైసూరు గవర్నమెంటు అసిస్టెంటు కంట్రోలరుగారైన శ్రీ యం. యస్. రామచంద్రయ్యగారి జ్యేష్ఠపుత్రుడును, ... ఇండియన్ పోస్టల్ డిపార్టుమెంటులో ... శ్రీ కల్లూరు కృష్ణమూర్తిగారి ... 26-6-40 తేదీన ... వివాహము జరిగినది. ...

స్థిరసైన్య దరఖాస్తులు

ప్రభుత్వంవారు ... దరఖాస్తులు పెట్టవలసినదని ... ప్రభుత్వం ప్రకటించిరి.

సంతమాగులూరు రైలు ప్రమాదం

(1-వ పేజీ తరువాయి)

వాడరేవు ... ప్రక్క ... ఆసుపత్రిలో చేర్చబడెను. ... ప్రమాదము జరిగిన 14 గంటలలో ... బెజవాడనుండి, ... 1938 లో ఈ ... అప్పటినుండి ... జరుగలేదు.

ఇక రైల్వే పెట్టెలు తీయుటకు ... మంగళవారం, బుధవారంనాటికి గాని ... పెట్టెలపైనుంచి చూచినచో ... శవములు ... గాయపడినవారు ... తేరు.

... బంధువుల ... అంటించబడెను. ...

చనిపోయినవారి పేర్లు

1. తాడికొండ వాస్తవ్యులు ఆదెమ్మ, 2. వీరమ్మ, 3. హనుమాయమ్మ, 4. కంతేటి సీతమ్మ, 5 త్రిపురనేని నరసింహారావు 6 పెద్ది సుబ్బమ్మ, 7. తంగాల శేషమ్మ, 8. రైల్వే కానిస్టేబిల్ వెంకటనారాయణ, 9. కొండా వీరారెడ్డి బెజవాడ, (తాడికొండ) 10. పాపమ్మ, 11. రైల్వే అంపర్ ..., ... మరియొక 60 ఏండ్ల ... గలరు.

ప్రమాదానికి కారణం

మదరాసు, జూలై 10:— సంతమాగులూరు రైలు ప్రమాదం గూర్చి ప్రభుత్వాధికారులను విచారింపగ స్టేషనుకు ... బెజవాడ ... జిల్లా కలెక్టరు ... రైలుకట్టపై ... వచ్చి ... ప్రమాదం సంభవించినదని ... తెలుపబడెను. 7 వ తేదీ సాయంకాలం ... ప్రమాదం జరిగిన చోటికి 3 మైళ్ల దూరంలో ఒక ... శవం దొరికింది. ...

మరి మూడు శవాలు

సంతమాగులూరు రైల్వే ప్రమాదం జరిగిన స్థలంలో మరి మూడు శవాలు దొరికినవి. మొత్తం దొరికిన శవాలసంఖ్య 28 యని ప్రకటింపబడినది.

నిర్దుష్టమగు విచారణ అవసరము

బెజవాడ, జూలై 8:— ఆంధ్రమహాసభ సంయుక్త కార్యదర్శి శ్రీ ... బి. ఎ. బి. యల్. గారిట్లు వ్రాయుచున్నారు:—

ఈనెల 6 వ తేది రాత్రి సంతమాగులూరు ... జరిగిన రైలు ప్రమాదం ... బెజవాడ ... రైలు ... ఒక రైల్వే అంపర్ ... బెజవాడ స్టేషను ... నిర్దుష్టమైన విచారణ జరిపి ... ప్రయాణీకులు ... పంచాయతీ ... తిరుపతి ... నిర్దుష్టమైన విచారణ జరిపి ...

ఇండియన్ సెక్యూరిటీస్ ఆక్టు సవరణ బిల్లు

న్యూఢిల్లీ, జూలై 9:— రాబోవు భారత అసెంబ్లీసభలో 'ఇండియన్ సెక్యూరిటీస్ ఆక్టు (సవరణ)బిల్లు'ను సర్ జెర్మి రెయిస్ మెంబరు ప్రతిపాదింతురు. ... ఇండియా ప్రభుత్వమువారు ... సెలెక్టు కమిటీకి ... ప్రభుత్వమువారు ... ప్రవేశపెట్టనున్నారు.

సామ్రాజ్య వైమానిక సభ- ఇండియాకు ప్రాతినిధ్యము

సామ్రాజ్య వైమానికసభలో పాల్గొనవలసినదని బ్రిటిషు ప్రభుత్వమువారు భారత ప్రభుత్వమునకు ఆహ్వానము పంపిరి. భారత ప్రభుత్వమువారీ ఆహ్వానమును అంగీకరించిరి. సభ ... జరుగునో యింకను నిర్ధారణ కాలేదు. కాని ఇదివరలో ఇండియాలో సివిల్ ఏవియేషను డైరెక్టరు జనరలుగా నుండిన సర్ ఫ్రెడరిక్ టిమ్స్ గారు భారతదేశ ప్రధాన ప్రతినిధిగా సభకు వెళ్ళవచ్చు ను. ... సర్ ఫ్రెడరిక్ ... పనిచేయుటకు ... అంగీకరించినారు.

రష్యాకు తాత్కాలిక నష్యావ రాయబారము

ప్రస్తుత యుద్ధపరిస్థితులలో భారతదేశమునుంచి వెళ్లదలచిన తాత్కాలిక నష్యాన రాయబారమునకు స్వాగతమొసంగ ... రష్యా నిరాకరించెనని తెలియుచున్నది. సాధారణ పరిస్థితులలో నిట్టి సద్భావన రాయబారమునకు ... స్వాగతమొసంగి యుండెడి వారే కాని, ప్రస్తుత యుద్ధ పరిస్థితులలో ... తెలియుచున్నది. ఈ కారణముచేతనే భారతదేశమునకు తమ రాయబారవర్గమును పంపజాలమని రష్యావారు తెలిపిరి.

భారత తాత్కాలిక రాయబారవర్గమునకు స్వాగత మొసంగెదరా ? అని రష్యానుండి ఈ దేశమున కిట్టి రాయబారవర్గము నొకదానిని పంపెదరా యని యిటీవల ఇండియా ప్రభుత్వమువారు బ్రిటిషుప్రభుత్వం ద్వారా రష్యావారి నడిగియుండిరి.

(స్వకీయవిలేఖరి)

పోలిష్ తాత్కాలిక ప్రధాని రాజీనామా

లండను, జూలై 9:— పోలిష్ తాత్కాలిక ప్రధాని యం. స్టాని స్లావు ... గారు తన రాజీనామాను ... సమర్పించెను. ... అంగీకరించినది లేనిది యింకా తెలియలేదు. పోలిష్ ప్యాబినెటు అవలంబించుచున్న విధానము ... ప్రజాస్వామ్య సూత్రాలను సరిగా అనుసరించవలెనని ... తమ అభిప్రాయంతో నున్నారు. ఈ విషయమై ఆలోచించుటకు క్యాబినెటు సమావేశం కానున్నది.

రైలుపెట్టెలో పైబల్ల మీద, బరువైన సామానులనేకములు పెట్టి ప్రయాణము చేయుట నేను చూచితిని. ఆ బరువు పైనుండి ... ప్రయాణము చేయుచున్న, రైల్వే పోలీసు కానిస్టేబిల్ ... రక్షింపగలిగిరి.

... నిర్దుష్టమైన విచారణ జరిపి ప్రజలకు నిజపరిస్థితులు తెలుపుట రైల్వే అధికారులు ... ప్రభుత్వం ... ఇవ్వవలసియుండును.

ఇందు విషయమై నరసరావుపేట ... సంఘమువారు ... కోరవలయునని ప్రార్థించుచున్నాము. ... ఈనెల 19 తేది గుంటూరులో జరుగనున్న ఆంధ్రమహాసభ వార్షిక సమావేశమునకు ... తీర్మానములను అంగీకరించి, ... సిద్ధముగా నున్నాము.

లండనుపై పగటిపూట విమాన దాడి

రెండు శత్రువిమానాలు కూల్చబడెను

లండన్, జూలై 9:— ఈనాటి ప్రకటన ... మాత్రం లండను ... పగటిపూట ... విమానదాడి ... లండను ... సమీపించినవి. ...

జనవరి 27 వ తేదీ తరువాత లండనులో పగటిపూట దాడి జరుగుట ఇదియే. ప్రభుత్వ ... ఒక శత్రువిమానం ... కాలిపోయెను. ... శత్రువిమానాలు ... ఒక శత్రు విమానం ... మరణించెను. ...

లండను పైభాగమునుండి ... సాయంత్రం కూలెను. ... విమానము ముక్కలైపోయెను.

లండను ... 12 మంది పోయిరని తెలియుచున్నది.

ఫ్రెంచి జాతీయ స్వాతంత్ర్య కమిటీ సభ

అల్జియర్సు, జూలై 9:— ఫ్రెంచి జాతీయ స్వాతంత్ర్య కమిటీ సభ్యులు ఈనాడు ఉదయము తొందరగా ఒక అత్యవసరసభను ఆహ్వానించబడిరి. ... కార్యక్రమము ... నున్నది. ... జరిగిన కమిటీ సభనుగురించి ... ప్రకటనలో ... ఫ్రెంచి పక్షము ఇంగ్లండులో ... ఆలోచించిరని తెలుపబడెను.

ఫ్రెంచికమిటీ యితర ప్రభుత్వాల అంగీకారం

ఫ్రెంచిజాతీయ కమిటీని ఫ్రాన్సుప్రభుత్వంగా బెల్జియము, పోలెండు యుగోస్లావియా, జెకోస్లొవేకియా, ... అంగీకరించెనని తెలియుచున్నది. ... ప్రభుత్వాలు ... అంగీకారం ... తెలియుచున్నది.

రూజువెల్టు అసందిగ్ధమగు వ్యక్తిత్వము

ఫ్రెంచి జాతీయకమిటీని అమెరికా అంగీకరించునా యను ప్రశ్నకు రూజువెల్టు అధ్యక్షుడు అసందిగ్ధముగా ప్రత్యుత్తరమొసగక ... ప్రజలు ... అయి యున్నారని తెలిపిరి.

చైనాయుద్ధం:

జపాను సేనల కొత్తయత్నం

చుంకింగ్, జూలై 9:— ... చైనాసేనల ... జపానుసేనలు కొత్తగా ... చైనా యుద్ధ కార్యాలయ ప్రకటన ... చైనాసేనల ... 10 వేల సైన్యం ... పోరు ...

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూలై 10:—

(281 ... 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు)

క్రొత్తరకం ... ఆఫీసు రకం		
,, ,, ,,	86-12-0	87-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 సౌనులు గలది 1-కి ...రకం స్టాకు లేదు		
ఎక్సు వెల్లరు	175-0-0	179-0-0
... 38 సౌనులు గల ... 1-కి		16-12-9
ఆముదము (మిల్ డెలివరి) ఎక్సు వెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 సౌనులు గలది 1-వ రకం	210-0-0	214-0-0

పత్తి

కొన్నాగు	48-15-8	46-5-9

బంగారు వెండి ధరలు

బొంబాయి, జూలై 10 — 1-0 గం.

బంగారు 1-కి (...)		57-0-0
బంగారు 1-కి (...)		57-4-0
... బంగారు	(...)	79-12-0
... 1-కి		79-0-0
... వెండి ... 100-కి (...)		120 4 0
వెండి ...	1-కి	1-2 6

ప్రకటన

పొన్నూరు, నిడుబ్రోలు, చేబ్రోలు, పెదకూరపాడు, వానికి చుట్టుపట్ల గ్రామాల్లోను, మా ఆంధ్ర దిన, సచిత్రవార, భారతీపత్రికలకు వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ దగ్గుపాటి సీతారామయ్య, శ్రీ మద్దిగుంట వెంకటసుబ్బారావు గార్లను మా న్యూస్ ఏజంట్లుగా నియమించినాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

QUININE SULPHATE
TABLETS—5 grs.

100	... ...	Rs. 7
500	... ...	30

AMERICAN DRUG CO.,
Post Box No. 2157, Calcutta.

—: జాతక ఫలములు :—

జనన తేది, జనన కాల ఘటికలు, ప్రస్తుత వయస్సుతో 2 ... పంపినచో జాతకమని ఆయుర్భాగ్యములు; కళత్రములు, సంతానము, ... 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము. ... 1 సం॥నకు ... రు 1-4-0 లకును.
ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురం, (...) ...

ఫ్యాన్సీ లివర్ రిస్టు వాచి

రూ. 13/15/-

... 5 సం॥ల గ్యారంటీతో ... రూ. 13/15/- ... రూ. 14/8/- 10 సం॥ల గ్యారంటీగల ... రూ. 16-8-0 ... రూ. 18-14-0 ...

CALCUTTA CLOCK CO. (Sec 396)
Post Box No. 12205, Calcutta

సురాజమల్స్

వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,

318, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

సరస్వతీ పాకెట్ డిక్షనరీ

బజారులో నున్న ఈ మాదిరి నిఘంటువులలో శ్రేష్ఠమైనది. సుమారు 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగర్థములు వివరముగా వ్రాయబడినవి. ఇది చేతనున్నవారికి సాధారణముగా పెద్ద నిఘంటువుల అక్కర ఉండదు. హైస్కూళ్లలో చదువు బాలబాలికలకు, ప్రైవేటుగా ఇంగ్లీషు నేర్చుకొనువారికి, ట్యూటర్లకు, మిగుల ఉపయోగకరము. పాకెట్టు సైజు. ... 665 పేజీలు, గిల్టు ... వెల రు 1-8-0.
వివరములకు:—సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి, అని వ్రాసెది.

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,

హెడ్ ఆఫీసు: మర్కంటైల్ బిల్డింగ్సు, నెం. 9 లాల్ బజారు, కలకత్తా.
బ్రాంచి ఆఫీసు: 334 తంబుశెట్టివీధి, పో. బా. 150 మదరాసు.
... బెజవాడ. ... 1101, ... హైదరాబాదు (దక్కన్)

కల్పౌషధాలు యెప్పుడు తప్పిపోవు

అతిమూత్రం, కీళ్లవాతం, ఉబ్బసం, క్షయ, రక్తక్షయం, అగ్నిమాంద్యం, ... స్త్రీలవ్యాధులను, దీర్ఘవ్యాధులను, తప్పక నయముచ్చును. ... చికిత్స చేయవలసియున్నది. ... వ్రాసుకొనవచ్చును.

కల్ప పండిత ఇ. శ్రీనివాసాచారి,
నాగేశ్వరరావుపంతులురోడ్డు, త్యాగరాయనగర్, మద్రాసు.

గారడీ

కాకినాడ ధన్వంతరీ ఔషధాలయంవారి "బోదవ్యాధినివారిణి" నా బోదవ్యాధిని ... నిర్మూలించెను. నేను ప్రస్తుతములో ... ఆంగ్లేయవైద్యులచేతను, ఆయుర్వేదవైద్యులచేతను ... కాలేదు. నేను 'బోదవ్యాధినివారిణి' సేవించి 5 సంవత్సరములు కావచ్చినది. ... తెల్పుటకు సంతోషించుచున్నాను.

కాకినాడ 23-7-1940

(సం) శ్రీపాద రామయ్య, బి. ఏ., ...



నాడిన రోజరు బ్లేడ్లను పదునుచేయుటకు
రీగల్ వండర్ స్ట్రాప్
... వాడబడుచున్నది.
... రు. 1/-లు ... మనియార్డరు ద్వారా గాని పంపుడు. ... వ్రాసుకొనుడు.

రీగల్ యేజన్సీస్, అర్కాటురోడ్డు, వెల్లూరు. (నార్తు ఆర్కాటు.)

... (సం.) సి. ఎం. రావు.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.